క్లుప్తంగా

సీఎస్‌డీటీకీ సన్మానం



సీఎస్‌డీటీ రామారావును సత్కరిస్తున్న రేషన్ డిపో డీలర్లు

రేగిడి: మండల ఇన్‌చార్జ్ సివిల్ సప్లయి డీటీ (సీఎస్‌డీటీ)గా పనిచేసిన పిన్నింటి రామారావుకు ఆదివారం రేషన్‌డిపో డీలర్లు ఘనంగా సత్కరించారు. రామారావు ఎఫ్ఏసీ తహసీల్దార్‌గా వంగర బదిలీపై వెళ్లిన సందర్భాన్ని పురస్కరించుకుని సత్కరించామని మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు ఎస్.రామమూర్తినాయుడు తెలిపారు. వైస్ ఎంపీపీ వావిలపల్లి జగన్మోహనరావు, అంబళ్ల సత్యంనాయుడు, చింత సత్యం నాయుడు, రాంబాబు, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

బొంతలకోటికి భారత్ గౌరవ్ అవార్డు



జైపూర్‌లో అవార్డును స్వీకరిస్తున్న బొంతలకోటి

బొబ్బిలిరూరల్: మండలంలోని కోమటిపల్లి గ్రామానికి చెందిన తూర్పుభాగవతం కళాకారుడు బొంతలకోటి శంకరరావును భారత గౌరవ్ అవార్డు వరించింది.రాజస్థాన్‌కు చెందిన ఈసస్ చారిటబుల్ ట్రస్ట్‌వారు–2025కు ఈ అవార్డు అందజేసిందని శంకరరావు సాక్షికి తెలియజేశారు. శనివారం జైపూర్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో ఈ అవార్డును బహుకరించిందని తెలిపారు. దూరదర్శన్ మాజీ సహాయ డైరెక్టర్ రాజ్‌పురోహిత్,సమాచార ప్లస్ 24 డైరెక్టర్ జితేంద్రసింగ్ చేతులమీదుగా ఈ అవార్డు అందుకున్నట్లు చెప్పారు.

నిత్యావసర సరుకుల అందజేత



దత్తత కుటుంబాలకు సరుకులు అందజేస్తున్న దాతలు

రాజాం సిటీ: మున్సిపాలిటీ పరిధి పొనుగుటివలస గ్రామానికి చెంది న శివరా మాంజనేయ యువజన సంఘం ఆ గ్రామంలో రెండు కుటుంబాలను దత్తత తీసుకుంది. వీరికి నెల రోజులకు సరిపడా నిత్యా వసర సరుకులను సంఘ సభ్యులు ఆదివారం అందజేశారు. ప్రతీనెల మాదిరిగానే ఈ నెల కూడా దత్తత కుటుంబాలకు సరుకులు అందిచామని యువజన సంఘం సభ్యులు ఆర్.శ్రీనివాసరావు, బి.భాస్కరరావు, జి.గోవిందరావు తెలిపారు.

నేటి నుంచి పశువులకు టీకాలు

బొబ్బిలిరూరల్: మండలంలోని పాడి పశువులకు సోమవారం నుంచి గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయనున్నట్లు పశుసంవర్ధక శాఖ ఏడీ ఎల్.విష్ణు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. జాతీయపశువ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా అన్ని గ్రామాల్లో మూడునెలల వయస్సు దాటిన లేగ దూడలకు, పాడి పశువులకు ఉచితంగా టీకాలు వేయనున్నట్టు పేర్కొన్నారు. పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

వాహన తనిఖీలు



వాహన తనిఖీలు చేస్తున్న ఎస్ఐ షేక్ శంకర్

వంగర: మండల కేంద్రంతో పాటు మగ్గూరు, మద్దువలస గ్రామాల జంక్షన్ల వద్ద ఎస్ఐ షేక్ శంకర్ ఆధ్వర్యం లో పోలీస్ సిబ్బంది ఆదివారం వాహన, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. వాహన పత్రాలు, వాహన చోదకుల డ్రైవింగ్ లైసెన్స్‌లు పరిశీలించారు. వాహన చోదకులను బ్రీత్ ఎనలైజర్‌తో పరీక్షించారు. ద్విచక్ర వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని, మైనర్లకు వాహనాలు ఇస్తే సంబంధిత వాహన యజమానులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

- యథేచ్ఛగా ఇసుక, కంకర అక్రమ రవాణా
- చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్న రెవెన్యూ సిబ్బంది
- పలువురు ఉద్యోగుల చేతివాటంతో అక్రమార్కులకు పంట



బొబ్బిలిలోని కొత్త రైల్వే స్టేషన్ సమీపంలో కంకరను డంప్ చేసే చోటు



అలజంగిలో ఇసుక తవ్వకాలు

ఆగని ఇసుక దందా

బొబ్బిలి: బొబ్బిలి పరిసర ప్రాంతాల్లో ఇసుక,కంకర అక్రమ దందా మూడు లారీలు, ఆరుట్రాక్టర్ల చందాన కొనసాగుతోంది. నియోజకవర్గంలోని బొబ్బిలి, బాడంగి,తెర్లాం,బాడంగి మండలాల్లో అక్రమార్కులు కొందరు వీటి వ్యాపారాన్నే ఉపాధిగా మలచుకోవడంతో ఈ దందా ఆగడం లేదు. కింది స్థాయి రెవెన్యూ ఉద్యోగులు కొందరు అక్రమార్కులకు సహాయ,సహకారాలు అందిస్తుండడంతో వారు మరింత రెచ్చిపోతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నియోజకవర్గంలో వేగావతి నది,చిన్న నదులు,గెడ్డలు ప్రవహిస్తున్నాయి. ఈ ప్రాంతాల్లో గతంలో ఇసుక ర్యాంపులను మైనింగ్, రెవెన్యూ,పంచాయతీ,ఆర్‌డబ్ల్యూఎస్ శాఖలు పర్యవేక్షించి గుర్తించేవి. నిబంధ నల ప్రకారం వంతెనలు, తాగునీటి ఇన్ ఫిల్టరేషన్ బావులకు కనీసం 500 మీటర్ల దూరంలో మాత్రమే గుర్తించిన ఇసుక రేవుల్లో నిర్ణీత పరిమాణంలో ఇసుకను తవ్వుకోవాలి. కానీ ప్రస్తుతం జిల్లాలో ఎక్కడా ఇసుక తవ్వకా లకు సంబంధించిన రేవులను గుర్తించలేదు. అయినప్పటికీ ఉపాధిగా ఈవ్యాపారాన్ని మలచుకున్న పలువురు వ్యాపారులు యథేచ్ఛగా ఇసుకను తోడేస్తున్నారు. పాత వంతెనలు, నిర్మాణంలో ఉన్న వంతెనలే కాకుండా తాగునీటి పథకాలకు సంబంధించిన ఇన్ ఫిల్టర్ బావుల వద్ద కూడా తవ్వేస్తుండ డంతో ఇన్‌ఫిల్టర్ బావులు కూలిపోయి తాగునీటి సరఫరా నిలిచిపోతుండడం పరిపాటి అయింది. అయినా ఈదందాకు అధికారులు అడ్డుకట్ట వేయలేకపోతున్నారు.

కంకర తవ్వకాలకు అడ్డూ అదుపు లేదు

ఇసుక అక్రమ రవాణాతో పాటు మరో వైపు కంకర తవ్వకాలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. బొబ్బిలిలో కోర్టు భవన నిర్మాణంలో భాగంగా పిల్లర్ల కోసం తవ్విన గోతుల్లోని కంకరను వేరే చోట డంప్ చేసి, దానిని కూడా గ్రావెల్ కాంట్రాక్టర్ విక్రయించుకుంటున్నట్లు విమర్శలు వస్తున్నాయి. ఇక్కడ పిల్లర్ల కోసం తవ్వగా వచ్చిన మట్టిని కోర్టు వద్ద ఉన్న ఖాళీ ప్రదేశంలో కాకుండా వేరే చోట ఎందుకు డంప్ చేస్తున్నారన్నది ప్రశ్న. కంకర వ్యాపారులు మండల కేంద్రాలకు చేరవేసేందుకు చుట్టుపక్కల గ్రామాల్లోని చెరువులను తవ్వేస్తున్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో వాల్టా చట్టం ఊసేలేక పోవ డంతో ఈ పరిస్థితి తలెత్తిందని పలువురు అంటున్నారు. ఇక రెవెన్యూ సిబ్బంది,వారినిపర్యవేక్షించే ఉద్యోగులు వివిధ ధ్రువ పత్రాలకు వసూలు చేసినట్టే ఈ ఇసుక, కంకర అక్రమార్కులను కూడా వదలక పోవడంతో వీరి వ్యాపారం దేదీప్య మానంగా వెలిగిపోతోందనే వ్యాఖ్యలు తరచూ వినపడుతున్నాయి. నియోజకవర్గంలో ఇసుక, కంకర వ్యాపారం చేసేవారు దాదాపుగా 50 మంది వరకూ ఉండొచ్చని అంచనా.వీరి వద్ద మరో వందకుపైగా సిబ్బంది కూడా పని చేస్తున్నారు. వీరికి ఇసుక లేదా కంకర రవాణా చేస్తున్నప్పుడు తూతూ మంత్రంగా జరిమానా వేయడం విశేషం. పట్టుకున్న ఇసుక, కంకర విలువ కన్నా తక్కువ రుసుము జరిమానాగా విధిస్తుండడంతో పాటు ఆ వాహనాలను (ఇసుక,కంకరతో కలిపి)వదిలేయడం వల్ల అక్రమాలకు మరింత ఆనందాన్నిస్తోంది.

సిఫార్సులతో నచ్చిన చోటుకు డెప్యుటేషన్లు

బొబ్బిలి మండలంలో సుమారు ఎనిమిది మంది వీఆర్‌ఓలకు వేరే గ్రామాల్లో డెప్యుటేషన్లు వేశారు. కింది స్థాయి రెవెన్యూ అధికారులు, నాయకులు ఎమ్మెల్యే వద్ద చెప్పగా అతని సిఫార్సుల మేరకు ఉన్నతా ధికారులు డెప్యుటేషన్లు ఎవరికి నచ్చిన చోట వారినే నియమించారు. దీంతో వీఆర్‌ఓలు కూడా ఇసుక అక్రమ రవాణా, గ్రావెల్ దందాను చూసీ చూడనట్టు వదిలేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వారి కనుసన్నల్లో ఈ రవాణా జరుగుతోందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. మరీ ఎక్కువ పరిమాణంలో తవ్వకాలు సాగించిన వారికి, రెవెన్యూ అధికారుల మాటలు వినని రవాణాదారులకు మాత్రం తక్కువ మొత్తంలో అపరాధ రుసుములు విధిస్తున్నారు.మిగతా వారికి పచ్చజెండా ఊపేస్తున్నారు.

విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటాం

ఇసుక, గ్రావెల్ రవాణాకు సంబంధించి రెవెన్యూ సిబ్బంది ఎవరి వద్దా వసూలు చేయడం లేదు. ఒక వేళ అలా చేసినట్లయితే విచారణ చేసి చర్యలు తీసుకుంటాం. కోర్టు ఆవరణలో తవ్విన మట్టినే తిరిగి వేస్తున్నారు.ఎక్కడ నుంచి తెచ్చినది కాదని తాము చేసిన ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. – ఎం.శ్రీను, బొబ్బిలి తహసీల్దార్

మల్లమ్మ చెరువుకు గండి

- వెంటనే పూడ్చాలని రైతుల విజ్ఞప్తి



చెరువుకు పడిన గండిని చూపిస్తున్న రైతులు

బొబ్బిలి: ఇటీవల కురిసిన వర్షాల వల్ల ఎగువ నుంచి వస్తున్న వరద నీరు వల్ల మున్సిపాలిటీ పరిధిలోని మల్లమ్మపేట రెవెన్యూలో ఉన్న మల్లమ్మ చెరువుకు ఆదివారం గండిపడింది. వెంటనే స్థానిక రైతులు గండిపడిన ప్రదేశానికి వెళ్లి ఇసుక బస్తాలు అడ్డు వేశారు.అయితే రైతులు పూర్తిస్థాయిలో గండి పూడ్చడం లేకపోయారు. గండిని పూర్తిగా పూడ్చడం తమకు తలకు మించిన భారమని, వెంటనే గండి పూడ్చి గట్టును పటిష్టం చేయాలని ఇరిగేషన్ అధికారులకు రైతులు విజ్ఞప్తి చేశారు. రైతులు పెంట అప్పలనాయుడు, పోల జగన్నాథం, పోల వెంకటరమణ, కర్రి అప్పారావు మాట్లాడుతూ మల్లంపేట గ్రామం నుంచి ఇరిగేషన్ కాలువ పరిధిలోని కొత్త చెరువు, తమ్మినాయుడు చెరువు, మల్లమ్మ చెరువులు ఉన్నాయన్నారు. ఈచెరువులు గొలుసుకట్టు కావడంతో వాటి నీరు పొంగిపొరిలి మల్లమ్మ చెరువులోకి చేరిందని, దీంతో చెరువు గట్టుకు గండిపడిందని చెప్పారు. సుమారు వంద ఎకరాల ఆయకట్టు ఉన్న ఈ చెరువు గట్టు కూడా బాగా పాడైపోయింద న్నారు. గండిని ప్రస్తుతం కొద్ది పాటి ఇసుక బస్తాలు వేసి నిలువరించగలిగినా ఏ సమయంలో చెరువు గట్టు పూర్తిగా తెగిపోతుందో చెప్పలేమని, అదే జరిగితే వరి పొలాలు నీట మునిగి పంట పాడైపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు యుద్ధ ప్రాతిపదికన గండిని పూడ్చడంతో పాటు, మదుములు నిర్మించి గట్టును పటిష్ట పరచాలని కోరారు.

రణభేరిని జయప్రదం చేయండి



రణభేరి వాల్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న యూటీఎఫ్ నాయకులు

రాజాం సిటీ: ఈనెల 17న జిల్లాలో చేపట్టనున్న యూటీఎఫ్ రణభేరి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి రెడ్డి మోహనరావు కోరారు. రణభేరి కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను రాజాంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా రణభేరి జాతా బొబ్బిలిలో ప్రారంభమవుతుందని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటై 15 నెలలు గడుస్తున్నా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో చొరవ చూపకపోవడం తగదన్నారు. విద్యారంగ సమస్యలు నానాటికి పెరిగిపోతున్నాయని, బోధనేతర పనులు రద్దుచేసి ఉపాధ్యాయులను బోధనకు పరిమితం చేసి ప్రభుత్వ విద్యారంగాన్ని పటిష్టం చేయాలని అన్నారు. ఉమ్మడి సర్వీసు రూల్స్ అమలుచేయాలని, రాష్ట్ర ప్రభుత్వం తన విద్యావిధానాన్ని ప్రకటించాలని కోరారు. 11వ పీఆర్‌సీ బకాయిలు, నాలుగు డీఏలను వెంటనే చెల్లించాలని, 12వ పీఆర్‌సీ కమిషన్ వెంటనే వేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులకు మధ్యంతర భృతి 30 శాతం ప్రకటించాలని కోరారు. కార్యక్రమంలో యూటీఎఫ్ రాజాం డివిజన్ కార్యద ర్శి జి.రమేష్, జిల్లా కార్యదర్శి పక్కి వాసు, పల్ల మురళి, బలివాడ నాగేశ్వరరావు, రాజాం, రేగిడి, వంగర, సంతకవిటి మండలాల నాయకులు డోల కృష్ణారావు, మువ్వల రమేష్, బెవర జగదీశ్వరరావు, గురవాన విష్ణుమూర్తి, వారాడ సత్యంనాయుడు, మూడడ్ల శ్రీని వాసరావు, గడే అప్పలనాయుడు, రౌతు దాలినాయుడు, గురుమూర్తి, నారాయణరావు, రవి, ఆనందరావు, సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

సేవాభావం అలవర్చుకోవాలి

రేగిడి: ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని అలవర్చుకోవాలని సత్యసాయి సేవా ఆధ్యాత్మిక కర్త పడాల ప్రసాదరావు అన్నారు. మండల కేంద్రంలోని విశ్వసాయి మందిరంలో భగవాన్ సత్యసాయిబాబా ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. సేవా కార్యక్రమాలు, వాటి ఫలితాలు, నామ సంకీర్తన, నగర సంకీర్తన వంటి అంశాల గురించి భక్తులకు ప్రసాదరావు వివరించారు. శ్రీకాకుళం జిల్లా ప్రశాంతి సేవా ఇన్‌చార్జ్ శ్రీనివాసరావు, భజన మండలి కన్వీనర్ లావేటి విష్ణుమూర్తి, మామిడి శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దేశ తల్లి వారాల సంబరాలు





గొల్లపల్లి హైస్కూల్ నుంచి దాడితల్లి ఆలయానికి ఊరేగింపుగా వెళుతున్న భక్తులు (ఇన్‌సెట్లో)పాత బొబ్బిలిలో ప్రభలతో ఆలయానికి వెళుతున్న గ్రామ పెద్దలు

బొబ్బిలి: పట్టణంలోని గొల్లపల్లి, పాత బొబ్బిలి సరేపోలమ్మ ఆలయాల పరిధిలో దేశతల్లి వారాల సంబరాలు ఆదివారం ఘనంగా జరిగాయి.పాత బొబ్బిలి సరేపోలమ్మ ఆలయ ధర్మకర్త,వైఎస్సార్ సీపీ నాయకుడు చోడిగంజి రమేష్‌నాయుడు, గొల్లపల్లి దాడితల్లి ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు మండల జనార్దనరావు, వజ్జి రవికుమార్,ఎస్.ఎస్.హేమంత్, ఆయా గ్రామాల పెద్దల ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. గొల్లపల్లి ఉన్నత పాఠశాల నుంచి సంబరాలు ప్రారంభం కాగా,పాత బొబ్బిలిలోని గ్రామ పురవీధుల్లో ప్రభలను ఊరేగించారు. భక్తులు, గ్రామ పెద్దలు ఊరేగింపుగా ఆలయానికి వెళ్లి దేశతల్లిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

చంద్రబాబు అంటేనే మోసం



కొండంపేటలో నిర్వహించిన 'బాబు ష్యూరిటీ -మోసం గ్యారెంటీ'లో డాక్టర్ రాజేష్, సూర్యనారాయణరాజు, నాయకులు

రాజాం: మోసం, వంచనకు మారుపేరు చంద్రబాబునాయుడు అని రాజాం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ తలే రాజేష్, ఆ పార్టీ నియోజకవర్గ పరిశీలకులు కె.వి.సూర్యనారాయణరాజు అన్నారు రాజాం మున్సిపాలిటీ పరిధిలోని కొండంపేట గ్రామంలో ఆదివారం 'బాబు ష్యూరిటీ -మోసం గ్యారెంటీ' కార్యక్రమం నిర్వహించారు. రాజేష్, సూర్యనారాయణరాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని వివరించారు. గతంలో జగన్‌హన్ రెడ్డి ముఖ్యమంత్రిగా అమలుచేసిన పథకాలను, ఎన్నికల ముందు కూటమి ఇచ్చిన హామీలను గుర్తుచేసి, వాటిని ఈ ప్రభుత్వం ఎగనామం పెట్టిన తీరును వివరించారు. అబద్ధాలే అజెండాగా కూటమి అధికారంలోకి వచ్చిందని, హామీలను విస్మరిం చడంతో పాటు గత ప్రభుత్వం అమలు చేసి సంక్షేమాన్ని కూడా ఈ నాయకులు కాలరాస్తున్నారని దుయ్య బట్టారు. లోకేష్ రెడ్‌బుక్ రాజ్యాంగంలో భాగంగా ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ నేతలను అక్రమ అరెస్టు చేస్తున్నా రని, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సినిమాలు తీసుకోవడంలో బిజీ అయ్యారని ఆరోపించారు. రాష్ట్రాన్ని అప్పులు ఆంధ్రా చేస్తున్నారని విమర్శించారు. వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు పాలవలస శ్రీనివాసరావు, పార్టీ పెన్షనర్ల విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు పాలవలస శ్యామ్, స్థానిక నాయకులు సలాది తులసీరావు మాస్టారు, ముద్దన సత్యారావు, వెంపల లక్ష్మణరావు, సలాది సతీష్, ముత్యాల రాము, పొట్నూరు శ్రీనివాసరావు, పిట్టా జగదీష్, గార సత్యనారాయణ, సింబాల రాము, ఓలేటి గణపతి, ఆశపు సూర్యం, కంబాల సుదర్శనరావు మాస్టారు పాల్గొన్నారు.

24న బహిరంగసభ



బహిరంగ సభకు సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సాంబయ్య, తదితరులు

బొబ్బిలి: పూనా ఒడంబడిక ద్వారా దళిత, తాడిత, పీడిత వర్గాలకు 1932, సెప్టెంబర్ 24న తీరని అన్యాయం జరిగిందని, అందుకే దానిని చీకటి దినం అంటారని అంబేడ్కర్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు సోరు సాంబయ్య అన్నారు. స్థానిక ఎన్‌జీఓ హోంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 24న దళితులకు చీకటి రోజు అని అన్నారు.స్థానిక తాండ్రపాపారాయ విగ్రహ కూడలిలో ఈనెల 24న బహిరంగ సభ నిర్వహించి పూనా ఒడంబడికపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు. దళితులు, బడుగు,బలహీనవర్గాల ప్రజలు హాజరు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం బహిరంగ సభకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఆర్‌పీఐ జాతీయకార్యదర్శి గొంప ప్రకాశరావు, పార్వతీపురం మన్యం జిల్లా మత్స్యకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు పి.జోగారావు, ఆదివాసీ సంఘ రాష్ట్ర నాయకులు తౌడయ్య,అంబేడ్కర్ పోరాట సమితి జిల్లా ప్రధానకార్యదర్శి ఎండ గోపాలరావు, సభ్యులు కోట రవి, సత్తి వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

కొట్టక్కిలో సీసీ కెమెరాల ఏర్పాటు

రామభద్రపురం: మండలంలోని కొట్టక్కిలో రామ మందిరం వద్ద సీఐ కె.నారాయణరావు,ఎస్ఐ వి.ప్రసాదరావు ఆధ్వర్యంలో శనివారం సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. సీఐ మాట్లాడుతూ గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు అప్పికొండ లక్ష్మునాయుడు సహకారంతో ఈ సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని చెప్పారు. గ్రామాల్లోని ప్రధాన జంక్షన్‌లలో సీసీ కెమెరాలు ఏర్పా టు చేస్తున్నామని తెలిపారు. నేరాల నియంత్రణ, నేరస్తులను పట్టుకోవడానికి సీసీ కెమెరాలు ఉపయోగపడతాయన్నారు.

డిగ్రీ ప్రవేశాల ఆలస్యానికి ప్రభుత్వ వైఫల్యమే కారణం

బొబ్బిలి: ఈ ఏడాది డిగ్రీ ప్రథమ సంవత్సరం ప్రవేశాలను ఇంత వరకూ కల్పించక పోవడం కూటమి ప్రభుత్వ ఘోర వైఫల్యమని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ బి.రవికుమార్ ఆరోపించారు. బొబ్బిలిలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడు తూ ఇంటర్ ఉత్తీర్ణులైన విద్యార్థులు ఐదు నెలలుగా ఖాళీగా ఉండడం ఎన్నడూ లేదన్నారు. మిగిలిన డిగ్రీ విద్యార్థులంతా కొద్ది రోజుల్లో మొదటి సెమిస్టర్ పరీక్షలు రాయనున్నారన్నారు. కానీ తొలి ఏడాది చదవాల్సిన విద్యార్థులకు ఎప్పుడు చేర్చుకుంటారో, వారికి సిలబస్ ఎప్పుడు పూర్తి చేస్తారో, పరీక్షలెప్పుడు నిర్వహిస్తారో తెలియని దుస్థితి నెలకొందన్నారు. ఈ గందర గోళ పరిస్థితుల మధ్య విద్యార్థులు నలిగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నెలలు గడుస్తున్నప్పటికీ కూటమి ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు.ఇప్పుడు అడ్మిషన్లకు అవకాశం ఇచ్చినా సెమిస్టర్‌కు ఆరు నెలల గడువు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ నిర్వాహకం వల్ల విద్యార్థులు చదువు, ఉత్తీర్ణతలో, ఆతర్వాత ఉపాధి అవకాశాల్లో తీవ్రంగా నష్టపోయే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు.

మోక్షకు బాలరత్న అవార్డు



విశాఖలో బాలరత్న అవార్డు అందుకుంటున్న మోక్ష అభినయ్

రాజాం: పట్టణంలోని బాలభవన్‌కు చెందిన వాకాడ మోక్ష అభినయ్‌కు ఏపీ బాలరత్న అవార్డు లభించింది. ఈఅవార్డును దాసరి నారాయణరావు కల్చరల్ అకాడమీ విశాఖపట్నంలోని అల్లూరి సీతారామరాజు ఆడిటోరియంలో ఆదివారం అందజేసింది. రాజాం జీఎంఆర్‌డీఏవీలో 4వ తరగతి చదువుతున్న మోక్ష ఆంధ్రాజాలారి నృత్య ప్రదర్శనతో పలువురిని ఆకట్టుకుంటుం ది. జానపదగేయాలకు లయబద్ధంగా నృత్యం చేసేలా ఈ విద్యార్థిని బాలభవన్ డైరెక్టర్ సుంకరి రమేష్ తీర్చిదిద్దారు. బాలరత్న అవార్డు అందుకున్న మోక్షను రాజాం పట్టణవాసులతో పాటు ఆమె తండ్రి తారక్ అభినందించారు.

సీపీఎస్‌ను రద్దు చేయాలని వినతి

బొబ్బిలి/ రాజాం సిటీ: ఎన్నికల్లో టీడీపీ కూటమి ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్‌ను రద్దు చేయాలని ఏపీటీఎఫ్ (ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్) సంఘ నాయకులు డిమాండ్ చేశారు. ఏపీటీఎఫ్ రాష్ట్ర అకడమిక్ కన్వీనర్ జేసీ రాజు ఆధ్వర్యంలో బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయనను బొబ్బిలిలో, ఏపీటీఎఫ్ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు మజ్జి మదన్ మోహన్ ఆధ్వర్యంలో రాజాంలో ఏపీటీఎఫ్ నాయకులు ఆదివారం వేర్వేరుగా కలిసి వినతిపత్రాలు అందజేశారు. ఈసందర్భంగా ఏపీటీఎఫ్ నాయకులు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ, ఉద్యోగులకు డీఏ, పీఆర్‌సీ బకాయిలు చెల్లించాలని, 12వ పీఆర్‌సీకి కమిషన్‌ను నియమించి, ఐఆర్‌ను వెంటనే ప్రకటించాలని, ఉద్యోగుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించాలని కోరారు. ఈహెచ్‌ఎస్ ఆర్థిక పరిమితిని రూ.25లక్షలకు పెంచాలని, బుక్‌లెట్ విధానాలు, యాప్‌లను రద్దు చేసి బోధనకు మాత్రమే ఉపాధ్యాయులను పరిమితం చేయాలన్నారు. కూటమి ప్రభుత్వ ఏర్పాటులో ఉపాధ్యాయులు, ఉద్యోగుల ప్రమేయముందని గ్రహించాలని, గడచిన ఎన్నికల ప్రచారంలో ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని కూటమి నాయకులు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ విజయనగరం ఉపాధ్యక్షుడు లంక రామకృష్ణ, జిల్లా కార్యదర్శి వై.భాస్కరరావు, సంఘ కార్యవర్గ సభ్యులు ప్రవీణ్‌కుమార్,ఏ. చెంచునాయుడు, ఆర్.ఎస్.రాజు, జి.హెచ్.జి.శర్మ, ఏ.అప్పారావు, ఎస్.రమేష్, శెట్టి శివరావు, వి.తారకేశ్వరరావు, బి.శ్రీనివాసరావు, వి.రామకృష్ణ, బి.ఉమామహేశ్వరరావు, వి.రామారావు, పి.శ్రీకర్, మక్క సురేష్, బి.అచ్యుతరావు, వి.రమణ, బి.పెంటన్నాయుడు, ఎస్.మధుసూధనరావు, గోవిందరావు పాల్గొన్నారు.

ఘనంగా గాడిచర్ల జయంతి



గాడిచర్ల చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న లైబ్రేరియన్ ,విద్యార్థులు

తెర్లాం: గ్రంథాలయ ఉద్యమ పితామహుడు, స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త గాడిచర్ల హరి సర్వోత్తమరావు జయంతిని స్థానిక శాఖా గ్రంథాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. గాడి చర్ల హరి సర్వోత్తమరావు చిత్రపటానికి లైబ్రేరియన్ సీహెచ్.కృష్ణమూర్తి, విద్యార్థులు, పాఠకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.